# బెరయ వారివలె దేవుని వాక్యాన్ని పరిశోధించండి

## దేవుని వాక్యాన్ని ఎలా అధ్యయనం చేయాలో ఎలా అన్వయించాలో నేర్చుకోండి

పిల్లలకు బోధించేవారు B2b చదివి అధ్యయనం చేయాలి.



**ప్రార్థన :** "మా పరలోకపు తండ్రీ మీ వాక్యాన్ని సరిగ్గా వివరించడానికి మరియు హృదయంలో భద్రపర్చుకోవడానికి సహాయం చేయండి.

ప్రస్తుత అవసరాలకు మరియు ఆచారాలకు సరిపోయే కార్యక్రమాలను ఎన్నుకోండి.

**1. మీ మనసును మరియు హృదయాన్ని దేవుని వాక్యంతో సిద్ధపర్చుకోండి.**


బెరయవారు సువార్తకు ఏ రెండు విధాలుగా ప్రతిస్పందించారో అపొస్తలుల కార్యములు 17:10–12లో చూడండి.
దేవుని సత్యం మన హృదయాలలో ఉత్పత్తి చేయవల్సిన అనేక విషయాలను 1 పేతురు 1:14–22లో చూడండి.
దేవుని వాక్యం మనలో ఎంత కాలం నిలిచి ఉంటుందో 1 పేతురు 1:24–25లో కనుగొనండి.
పౌలు తిమోతికి వ్రాసిన విషయాలేమిటో 2 తిమోతి 3:10–17లో చూడండి.

- పౌలు జీవితంలో గ్రహించిన ఏ విషయాలు అతనికి విలువైన ఉపదేశాన్నిచ్చాయి? 10–13 వచనాలు చూడండి.
- యేసు నందలి విశ్వాసము ద్వారా తన రక్షణ నిశ్చయత కలిగియుండుటకు బాల్యమునుండి తిమోతికి తెలిసిన విషయమేమిటి? 14–15 వచనాలు చూడండి.
- బైబిల్‌లోని వివిధ బాగాలు వ్రాసిన మానవ రచయితలను ఎవరు ప్రేరేపించారు? *10వ వచనం చూడండి.*
- మనం ఇతరులకు సహాయ పడడానికి బైబిల్‌ను ఏ విధంగా ఉపయోగించాలి? *మళ్ళీ 16వ వచనం చూడండి.*
- ఏ ఉద్దేశ్యంతో మనం ఆయన వాక్యాన్ని అధ్యయనంచేసి, అన్వయించుకోవాలని దేవుడు కోరుతున్నాడు? 17వ వచనం చూడండి.

2 తిమోతి 4:1–5లో యువ కాపరులకు నిర్దేశించిన అనేక విధులను కనుగొనండి 2 మరియు 5 వచనాలు చూడండి.

**2. మీ జతపనివారితో కలిసి వారమంతటికి కార్యక్రమాన్ని రూపొందించుకొండి.**

- విశ్వాసులను దర్శించి వారు స్వంతగా బైబిల్ అధ్యయనం చేయడానికి సహాయం చేయండి. ఉదాహరణ:
- సంఘంలోని కుటుంబాలు మరియు చిన్నచిన్న గుంపులు వాక్యాన్ని అధ్యయనం చేయడానికి సహాయపడండి.
- అధ్యయనంలో ఏమి నేర్చుకొన్నారో ఒకరినొకరు అడిగి తెలుసుకొనేలా ప్రోత్సహించండి.
- విశ్వాసులు ప్రతివారం అనేక వచనాలను మరియు వాక్యభాగాలను కంఠస్థం చేయడానికి సహాయపడండి.



**3. మీ జతపనివారితో కలిసి ఆరాధనా సమయానికి ఒక కార్యక్రమ ప్రణాళిక రూపొందించుకొండి.**

**ప్రార్థించండి :** మనం వాక్యాన్ని ధ్యానిస్తున్నప్పుడు తన పరిశుద్ధాత్మశక్తి ద్వారా మనతో మాట్లాడాలనీ, మరియు మనంవిన్న దానిని వెంటనే అమలు చేయడానికి సహాయపడాలనీ దేవున్ని ప్రార్థించండి.

**చదవండి.** అపొస్తలుల కార్యములు 17:10–12.

- మొదట, బెరయవారి వలె సువార్తకు ఎలా స్పందించాలో ప్రతి ఒక్కరు విని తెలుసుకోవాలని చెప్పండి.
- బెరయ వారి వలె మనం కూడా దేవుని వాక్యాన్ని పరిశోధించాలని వివరించండి.

నిర్లిప్తంగా వింటూ ఉండడానికి బదులుగా మనం చురుకుగా వాక్యాన్ని పరిశోధించి, మట్టి నుండి బంగారాన్ని వెలికితీసినట్టుగా దానిలోని సత్యాలను వెలికితీయాలి. మనంతట మనమే ఆసక్తితో వాక్యాన్ని పరిశోధించాలి. ఈ విషయంలో క్రింది సూత్రాలు మనకు సహాయం చేస్తాయి.

బైబిల్ బోధించే సత్యాలను యదాతథంగా గ్రహించడమెలాగో వివరించండి. నడిపింపు కొరకు ప్రార్థించిన తర్వాత నాలుగు విషయాలు పాటించండి.

1. వాక్యభాగంలోని ప్రతి పదాన్ని మరియు వాక్యాన్ని గమనిస్తూ క్షుణ్ణంగా చదవండి.
2. విషయం సరిగ్గా అర్థం కాకపోతే సందర్భాన్ని మరియు సమకాలీన పరిస్థితులను పరిశీలించి అర్థం చేసుకోవడానికి ప్రయత్నించండి. అంటే :

- ఎవరు, ఎందుకు వ్రాశారు?
- ఎవరి కొరకు వ్రాశారు?
- ఆ భాగంకన్నా ముందున్న వచనాలు, అధ్యాయాలుగానీ లేదా దాని తర్వాతి వచనాలు మరియు అధ్యాయాలు గానీ దానిలోని అర్థాన్ని వివరించడానికి సహాయపడుతున్నాయా?
- దానిలోని చారిత్రాత్మక సన్నివేశం ఏమిటి?
- అది ఎప్పుడు వ్రాయబడింది?
  (అది ఒకవేళ క్రీస్తుకు పూర్వం పాతనిబంధన కాలంనాటి వాక్యభాగమైతే దానిలో ఇశ్రాయేలు వారికివ్వబడిన ధర్మశాస్త్రపు నియమాలుంటాయి. అవి క్రొత్త నిబంధనకు చెందిన ఈనాటి సంఘాలకు వర్తించవు)
- మనం ఏం చేయాలని దేవుడు ఈ వాక్యభాగం ద్వారా తెలియజేస్తున్నాడు?

**ప్రాముఖ్యమైన అంశాలు :**

3. ఈ విషయాలన్నీ పరిశీలించిన తర్వాత ఆ వాక్యంలోని ప్రాముఖ్యమైన సత్యాలను మరియు అనుసరించవల్సిన విషయాలను వెలికి తీయండి.
4. నేర్చుకొన్న విషయాలను ఆచరణలో పెట్టండి.

మనకు బైబిల్‌ను ఇచ్చిన దేవున్ని **స్తుతించండి.**

దేవుని వాక్యాన్ని అధ్యయనం చేయడం ద్వారా తాము పొందిన ఆశీర్వాదాలను సాక్ష్యాల ద్వారా మరియు నివేదికల ద్వారా తెలియజేయమని విశ్వాసులను కోరండి.

## బైబిల్‌ను అర్థం చేసుకోవడం గూర్చి ఒక నాటిక

**మిస్టర్ సంప్రదాయం :** నూతన విశ్వాసి బైబిల్ చదువుతుండగా ఒక నిముషం చూసి, అతని చేతిలో నుండి బైబిల్‌లాగేసి ఇలా అంటాడు. "శ్రీయుత నూతన విశ్వాసిగారూ, నీ అంతట నీవు దేవుని వాక్యాన్ని అర్థం చేసుకోలేవు. దానికి బదులుగా నీవు సులభంగా అర్థం చేసుకోగలిగిన కొన్ని క్రొత్త పుస్తకాలిక్కడున్నాయి చూడు"!

**మిస్టర్ నూతన విశ్వాసి :** అతని షర్ట్ క్రింద నుండి మరొక బైబిల్‌తీసి ఇలా అంటాడు. "నీ పుస్తకాలు నీ దగ్గరే ఉండనీ! నేను దేవుని వాక్యాన్ని చదివి, ధ్యానించి, కంఠస్థంచేసి దానికి లోడడం ద్వారా నా హృదయంలో భద్రపర్చుకొన్నాను. కాబట్టి పరిశుద్ధాత్ముడు నాకు జీవమివ్వడానికి బైబిల్‌ను ఉపయోగిస్తాడని తెలుసు. అలా ఏ ఇతర పుస్తకమూ ఇవ్వలేదు.

**మిస్టర్ సంప్రదాయం :** ప్రాచీన లేఖనాలకు అర్థం వివరించగల బోధకులు మాత్రమే బైబిల్‌ను అర్థం చేసుకోగలరు.

**మిస్టర్ నూతన విశ్వాసి :** "అర్థం చేసుకోవడానికి పాటించవల్సిన సూత్రాలను పాటిస్తూ ప్రార్థనాపూర్వకంగా చదివితే ఏ విశ్వాసియైనా దేవుని వాక్యాన్ని అర్థం చేసుకోగలడని మా సంఘ కాపరి బోధించాడు."


పిల్లలు సిద్ధం చేసిన నాటికను మరియు కవిత/పాటను ప్రదర్శించమని చెప్పండి. వాటిని గూర్చి తాము సిద్ధంగా ఉంచుకొన్న ప్రశ్నలను వారు పెద్దవారిని అడగవచ్చు.

వారమమంతటి కొరకు మీరు రూపొందించుకొన్న కార్యక్రమాన్ని ప్రకటించండి. కుటుంబాలు మరియు గ్రూపులు ఆ వారంలో బైబిల్‌ను అధ్యయనం చేయడానికి ఒక ప్రణాళికనివ్వండి.

ఇద్దరు లేక ముగ్గురు ఒక జట్టుగా ఏర్పడి, ఒకరి కొరకొకరు ప్రార్థించి, కార్యక్రమాలను ఖరారు చేసుకొని, ఒకరినొకరు ప్రోత్సహించుకొండి మరియు, ఒకరికొకరు సహాయపడండి.

**ప్రభురాత్రి భోజనం** పరిచయం చేయడానికి నిర్గమ 12:3, 7–8 మరియు 12 వచనాలు చదవండి. మొదటి పస్కా బలిని క్లుప్తంగా వివరించండి. ఆ పవిత్రమైన పండుగను ఆచరించడం ద్వారా యేసు ప్రభువు ఆ పండుగకు ఒనగూర్చిన నూతన సత్యాన్ని ధ్యానించండి. యేసు దేవుని గొర్రెపిల్ల మనలను పాపం నుండి మరియ మరణం నుండి విడుదల చేయడానికి ఆయన బలిగా అర్పించబడ్డాడు.

**2 తిమోతి 3:16–17ను** కంఠస్థం చేయండి.



Copyright © 2004 by Paul-Timothy. May be freely copied. Download from www.Paul-Timothy.net